


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఆదిలాబాద్

మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్

బుధవారం 24 సెప్టెంబర్ 2025 పేజీలు 06


## ప్రభుత్వం ఇచ్చిన హామీలను

# అమలు చేస్తుంది

## - రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖామంత్రి గడ్డం వివేకానంద





**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

రాష్ట్ర ప్రజలకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖామంత్రి గడ్డం వివేకానంద అన్నారు. మంగళవారం జిల్లాలోని మందమర్రి పట్టణంలో కళ్యాణలక్ష్మి/షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తుందని, అర్హత గల ప్రతి లబ్ధిదారుడికి సంక్షేమ ఫలాలను అందించడం జరుగుతుందని తెలిపారు. నిరుపేద ప్రజలకు గూడు కల్పించే ఉద్దేశంతో రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గానికి 3 వేల 500 ఇందిరమ్మ ఇండ్లు చొప్పున కేటాయించి అర్హత గల లబ్ధిదారులకు అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అర్హత కలిగి ఉండి ఇందిరమ్మ ఇల్లు మంజూరు కానీ వారు ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు. గత 10 సంవత్సరాలలో అందని రేషన్ కార్డులను అర్హత గల ప్రతి ఒక్కరికి అందించి చౌక ధరల దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. సన్న బియ్యం పంపిణీ కొరకు 9 వేల కోట్ల రూపాయలు ప్రభుత్వం ఖర్చు చేసిందని తెలిపారు. నూతన గనుల ఏర్పాటుపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. మందమర్రి ప్రాంతంలో రహదారులు, మురుగు కాలువల వ్యవస్థను అభివృద్ధి చేసి ప్రజల ఇబ్బందులు తొలగించడం జరిగిందని, 50 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. అమృత్ పథకం ద్వారా మందమర్రి ప్రజలకు శాశ్వత మంచినీటి సౌకర్యం కల్పించడం జరుగుతుందని తెలిపారు. విద్యావ్యవస్థను పటిష్టపరిచే చర్యలలో భాగంగా అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం సదుపాయాలను పూర్తి స్థాయిలో కల్పించి, దాదాపు 10 వేల మంది నిష్ణాతులైన ఉపాధ్యాయులను భర్తీ చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని, ఈ విద్య సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగిందని తెలిపారు. ప్రజా సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం 500 రూపాయలకే రాయితీ గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇండ్లు, 10 లక్షల రూపాయల పరిమితితో రాజీవ్ ఆరోగ్యశ్రీ, ముఖ్యమంత్రి సహాయనిది, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని, అర్హత గల ప్రతి లబ్ధిదారుడికి అందే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం మండలంలోని 82 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి/షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ( మిగితా...2లో )

### మహిళ సంక్షేమం కోసం ప్రభుత్వం

## అనేక కార్యక్రమాలు చేపడుతుంది

### - మెప్మా కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్‌తో కలిసి ప్రారంభించిన మంత్రి వివేక్ వెంకటస్వామి

2లో



### కాంగ్రెస్ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక

## విధానాలను విడనాడాలి

### - ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇచ్చిన అనుమతులు వెంటనే రద్దు చేయాలి - అఖిలభారత కార్మిక సంఘాల కేంద్రం, ఎంసిపిఐయు పార్టీ డిమాండ్



బెల్లంపల్లి, సెప్టెంబర్ 23, సూర్య మేజర్ న్యూస్:

తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా బెల్లంపల్లిలోని అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ సంతోష్ కుమార్‌కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది అనంతరం ఏఐసిటియు రాష్ట్ర నాయకులు, ఎంసిపిఐయు పార్టీ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్,జిల్లా సహాయ కార్యదర్శి, పసులేటి వెంకటేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా లేబర్ బోర్డు కార్మికులకు సంబంధించి యాక్సిడెంట్, నార్మల్ డెత్‌లకు సంబంధించి ఎంక్వయిరీ (విచారణ) రిపోర్ట్ లేబర్ బోర్డులకు సబ్మిట్ చేయడానికి ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వడం వల్ల కార్మికులకు తీవ్ర అన్యాయం జరగడమే కాకుండా అవినీతి జరిగే ఆస్కారం ఉందనీ, ప్రైవేట్ కంపెనీలకు సంబంధించి ఏజెంట్లు కార్మికులను తీవ్ర ఇబ్బందులు పెడుతూ డబ్బులు వసూలు చేసే అవకాశాలు ఉన్నాయని, ఏదైతే లేబర్ బోర్డు పునారాలోచించి కార్మికులను దృష్టిలో ఉంచుకొని ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇచ్చినటువంటి అనుమతులు వెంటనే రద్దుచేసి, పాత పద్ధతిలోనే కొనసాగించే విధంగా చర్యలు తీసుకోవాలని, కార్మికులకు న్యాయం చేయాలని లేనియెడల అఖిల భారత కార్మిక సంఘాల కేంద్రం మరియు భారత మార్క్సిస్ట్ కమ్యూనిస్టు పార్టీ (ఐక్య) పార్టీ , ప్రజా సంఘాల ఆధ్వర్యంలో లేబర్ బోర్డును ముట్టడిస్తామని హెచ్చరిస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి పట్టణ కార్యదర్శి అరెపెల్లి రమేష్, షేక్ సర్వర్, పోచం, బాలయ్య, నవీన్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

### ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో

## వేగం పెంచాలి

### - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతంగా సాగాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సూచించారు. మంగళవారం సాయంత్రం సోన్ మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించిన కలెక్టర్, సంబంధిత అధికారులతో మార్క్ అవుట్, బేస్ మెంట్, తదనంతర నిర్మాణ దశలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగవంతంగా పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ నెల 30లోపు అనుమతులు పొందిన అన్ని ఇళ్లకు మార్కౌట్ ప్రక్రియ పూర్తి చేసి, వెంటనే నిర్మాణ పనులు ప్రారంభించాలన్నారు. గ్రామస్థాయిలో పంచాయతీ కార్యదర్శులు నిరంతరం ఇళ్ల నిర్మాణంపై పర్యవేక్షణ చేయాలని, ఎంపీడీవోలు, హౌసింగ్ అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఇళ్ల నిర్మాణానికి ఇసుక కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించిన కలెక్టర్, నిబంధనల ప్రకారం ప్రతి దశకు సంబంధించిన ఫొటోలు సంబంధిత వెబ్‌సైట్‌లో సమయానికి అప్‌లోడ్ చేయాలని చెప్పారు.



మిగితా2లో

## వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ ప్రజా సంక్షేమం దిశగా చర్యలు

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల,సెప్టెంబర్ 23,సూర్య మేజర్ న్యూస్ :**

ప్రభుత్వం వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ ప్రజా సంక్షేమం దిశగా చర్యలు చేపడుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని లక్సెట్టిపేట మండల కేంద్రంలో గల 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి ఆసుపత్రిలోని వార్డులు, ల్యాబ్, రిజిస్టర్లు, మందుల నిల్వలు, పరిసరాలను మండల తహసిల్దార్ దిలీప్ కుమార్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. ప్రభుత్వం వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేయడంతో పాటు అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో అవసరమైన వైద్యులు, ఇబ్బందిని



నియమించి మందులను అందుబాటులో ఉంచి ప్రజల సంక్షేమం కొరకు తగు చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

మిగితా2లో

సూర్య www.suryaa.com

బుధవారం 24 సెప్టెంబర్ 2025

# ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తుంది- రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖామంత్రి గడ్డం వివేకానంద

మొదటి పేజీ తరువాయి...

అనంతరం క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలో 6 లక్షల రూపాయల మున్సిపల్ నిధులతో నూతనంగా పునరుద్ధరించబడిన మెప్మా కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, క్యాతనపల్లి మున్సిపల్ కమిషనర్ రాజు, మందమర్రి మండల తహసిల్దార్ సతీష్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ ఈ కార్యాలయం 567 స్వయం సహాయక సంఘాలలోని 5 వేల 948 మంది మహిళా సభ్యులు సమావేశాలు, బ్యాంకు సంబంధిత కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రభుత్వం మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా రుణ సదుపాయం కల్పించి ప్రోత్సహించడం జరుగుతుందని, స్వయం సహాయక సంఘాల సభ్యులు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాన్ని వినియోగించుకుని ఆర్థిక స్వావలంబన పొందాలని, తమ కుటుంబ అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. మహిళ సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేస్తుందని మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకే రాయితీ గ్యాస్ సిలిండర్ అందించడంతో పాటు బ్యాంకు లింకేజీ ద్వారా రుణ సదుపాయం కల్పించి ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం క్యాతనపల్లి పరిధిలోని స్వయం సహాయక సంఘాలకు 2 కోట్ల రూపాయల విలువైన బ్యాంకు లింకేజీ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం పెంచాలి

### - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**మొదటి పేజీ తరువాయి...**

జిల్లా స్థాయిలో ఇందిరమ్మ ఇండ్ల పురోగతి వివరాలను కలెక్టర్ వెల్లడిస్తూ, తెలంగాణ ప్రభుత్వం పేదలకు గృహాలు కల్పించేందుకు ప్రతిష్టాత్మకంగా ఇంద్రమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. నిర్మల్ జిల్లాలో మొత్తం 9,161 ఇళ్లు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.(ప్రతి నియోజకవర్గానికి 3,500 చొప్పున, పీవీటీజీలకు ప్రత్యేకంగా) ఇందులో 60 శాంతం మార్క్ అవుట్లు పూర్తవగా, 50 శాతం పైగా ఇళ్లు బేస్‌మెంట్ స్థాయి వరకు వచ్చాయని తెలిపారు. ఇప్పటివరకు 24 కోట్ల 68 లక్షలు నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందని తెలిపారు. అదనపు ఆర్థిక సహాయం కావలసిన వారికి స్వయం సహాయక సంఘాలు (ఎస్‌హెచ్‌జిఎస్) దాదాపు రూ.3 కోట్లు రుణాలు అందిస్తున్నాయని తెలిపారు. గత 45 రోజుల్లో 20 రోజులు భారీ వర్షాలు కురిసినప్పటికీ, ప్రస్తుతం లబ్ధిదారులు వెంటనే ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేయాలని కోరారు. ఇండ్ల నిర్మాణాల్లో ఎటువంటి సమస్యలు ఉన్నా సమీప ఎంపీడివో, తహసీల్దార్ కార్యాలయాలను సంప్రదించాలని, లబ్ధిదారులకు అవసరమైన అన్ని విధాల సహాయం అందించేందుకు జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉందని తెలిపారు. ఎటువంటి వదంతులు, తప్పుడు సమాచారం నమ్మవద్దని, వేగవంతంగా నిర్మాణాలను పూర్తి చేస్తే, చెల్లింపులు క్రమంగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ అవుతాయని కలెక్టర్ తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, హౌసింగ్ పీడీ రాజేశ్వర్, ఎంపీడీవో సురేష్, సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శిథిలావస్థకు చేరిన పాఠశాల భవనాన్ని కూల్చేయండి

**కాసిపేట, సెప్టెంబర్ 23, సూర్య మేజర్ న్యూస్**

కాసిపేట మండలంలోని సాలెగూడా గ్రామంలో పాఠశాల భవనం శిథిలావస్థకు చేరి,ప్రమాదకరంగా మారిందని భవనాన్ని వెంటనే కూల్చివేయాలని ఎంపీఓ కి గ్రామస్తులు వినతి పత్రం ఇచ్చారు. పాఠశాల భవనం శిథిలావస్థకు చేరడంతో ఎప్పుడు ఏం జరుగుతుందో అని పిల్లలు వారి తల్లిదండ్రులు, గ్రామస్తులు భయభ్రాంతులకు గురవుతున్నట్లు వారు తెలిపారు. కావున పాఠశాల భవనాన్ని వెంటనే కూల్చివేయుటకు చర్యలు చేపట్టాలని వారు కోరారు. ఎంపీఓ సానుకూలంగా స్పందించి త్వరలోనే పాఠశాల భవనాన్ని కూల్చివేస్తామని తెలిపారని గ్రామస్తులు తెలిపారు. కార్యక్రమంలో సీడం గణపతి, పెంద్రం ప్రభాకర్, పెంద్రం శ్రీనివాస్, శంకర్, జైతు రవీందర్, కిరణ్, రాంచందర్, జలపతి తదితరులు పాల్గొన్నారు.



## అన్నదాతలకు తప్పని యూరియా తిప్పలు

**కడెం, సెప్టెంబర్ 23సూర్య మేజర్ న్యూస్ :** ఖానాపూర్ నియోజకవర్గంలోని ఆయా మండలాల్లో యూరియా కోసం రైతుల పడి గాపులు తప్పడం లేదు. ఈ నేపథ్యంలో సోమవారం రోజున కడెం మండల రైతులు ప్రధాన రహదారిపై యూరియా కోసం ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. మంగళవారం యూరియా కొరత తిరుస్తామన్న అధికారుల మాటలు విని, రైతులు మంగళవారం ఉదయమే పిఎసిఎస్ కార్యాలయానికి చేరుకుని, లైనులో చాలా సేపు నిలబడ్డారు, రైతులు తాము ఎంతసేపు నిలుచుంటామని ఆవేదన వ్యక్తం చేస్తూ, వారి చెప్పులను వరుస క్రమంలో పెట్టారు. అయిన యూరియా తిప్పలు తప్పలేదు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ గతంలో చూసుకుంటే యూరియా కోసం ఇలాంటి పరిస్థితులు ఎప్పుడూ లేవన్నారు. ప్రస్తుతం యూరియా కోసం రైతులు రోడ్లపైకి వచ్చి నిరసనలు తెలిపే పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు యూరియా దొరకకపోవడంతో తమ పంటలు ఎండిపోయే పరిస్థితి నెలకొందని ఆగ్రహం వ్యక్తం చేశారు . ఇప్పటికైనా అధికారులు స్పందించి తమకు అవసరమైనంత యూరియాను అందుబాటులో ఉంచాలని రైతులు కోరారు.



### మహిళ సంక్షేమం కోసం ప్రభుత్వం

## అనేక కార్యక్రమాలు చేపడుతుంది

### - మెప్మా కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి ప్రారంభించిన మంత్రి వివేక్ వెంకటస్వామి

**రామకృష్ణాపూర్, సెప్టెంబర్ 23, సూర్య మేజర్ న్యూస్**

రామకృష్ణాపూర్ క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలో 6 లక్షల రూపాయల మున్సిపల్ నిధులతో నూతనంగా పునరుద్ధరించబడిన మెప్మా కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, క్యాతనపల్లి మున్సిపల్ కమిషనర్ రాజు,



మందమర్రి మండల తహసిల్దార్ సతీష్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ ఈ కార్యాలయం 567 స్వయం సహాయక సంఘాలలోని 5 వేల 948 మంది మహిళా సభ్యులు సమావేశాలు, బ్యాంకు సంబంధిత కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రభుత్వం మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా రుణ సదుపాయం కల్పించి ప్రోత్సహించడం జరుగుతుందని, స్వయం సహాయక సంఘాల సభ్యులు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాన్ని వినియోగించుకుని ఆర్థిక స్వావలంబన పొందాలని, తమ కుటుంబ అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. మహిళ సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేస్తుందని మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకే రాయితీ గ్యాస్ సిలిండర్ అందించడంతో పాటు బ్యాంకు లింకేజీ ద్వారా రుణ సదుపాయం కల్పించి ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం క్యాతనపల్లి పరిధిలోని స్వయం సహాయక సంఘాలకు 2 కోట్ల రూపాయల విలువైన బ్యాంకు లింకేజీ చెక్కులను పంపిణీ చేశారు.

## ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను పాటించాలి

**బోథ్,సెప్టెంబర్ 23: సూర్య మేజర్ న్యూస్ :**

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని ప్రతి కుటుంబం విధిగా మరుగుదొడ్లు, ఇంకుడు గుంతలను నిర్మించుకొని పరిశుభ్రతను పాటించినప్పుడే గ్రామాలు బాగుంటాయని స్వచ్ఛ భారత మిషన్ జిల్లా కో ఆర్డినేటర్ జాదవ్ చంపత్ అన్నారు. బోథ్ మండలంలోని కౌట బీ గ్రామంలో




మంగళవారం స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఇంకుడు గుంతలు, మరుగుదొడ్ల నిర్మాణం, వినియోగంపై పంచాయతీ రాజ్ అధికారులు అరా తీయలన్నారు. తడి, పొడి చెత్తను వేరు చేయడంతో పాటు శానిటేషన్ పనులను పరిశీలించాలన్నారు. మరుగుదొడ్లు, ఇంకుడు గుంతల వాడకంతో కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరించాలని తెలిపారు. ప్లాస్టిక్ వినియోగంతో పర్యావరణానికి ముప్పు ఉన్న నేపథ్యంలో ప్లాస్టిక్ నివారణపై ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి షకీల్, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

### వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ

## ప్రజా సంక్షేమం దిశగా చర్యలు

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మొదటి పేజీ తరువాయి....**

ఈ క్రమంలో వైద్యులు, సిబ్బంది విధుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఆసుపత్రి పరిధిలో కొనసాగుతున్న క్యాంటీన్, మార్చురీ గదుల నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అనంతరం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి పాఠశాలలు కొనసాగుతున్న పనులను పరిశీలించారు. దసరా సెలవులు ముగిసి పాఠశాల ప్రారంభం లోపు పనులు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. మున్సిపల్ కమిషనర్ విజయ్ కుమార్ తో కలిసి అమృత్ 2.0 పథకంలో నీటి ట్యాంకుల ద్వారా నిరంతరం త్రాగునీటిని అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, అంతర్గత రహదారులు, మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని, నివాస ప్రాంతాలలో పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రతి ఇంటికి శుద్ధమైన త్రాగునీటిని సరఫరా చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. సీజనల్ వ్యాధుల నియంత్రణలో భాగంగా పాటించవలసిన జాగ్రత్తలపై ప్రజలకు వివరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణిలో రాజకీయ జోక్యం ఉండద్దు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

**నస్పూర్, సెప్టెంబర్ 23, సూర్య మేజర్ న్యూస్:** సింగరేణిలో రాజకీయ జోక్యం ఉండొద్దని, సింగరేణి బెల్ట్ మొత్తం కాంగ్రెస్ నాయకులే గెలిచారని, సరియైన సమయంలో సింగరేణి ప్రజలు,కాంగ్రెస్‌కు కచ్చితంగా బుద్ధి చెప్తారని, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. మంగళవారం ఆర్కే పై కాలనీలో హెచ్ఎంఎస్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ అనిల్ రెడ్డి ఇంట్లో, బతుకమ్మ పేర్చి స్థానిక మహిళలతో పాటలు పాడారు.ఈ సందర్భంగా, తెలంగాణ జాగృతి, హెచ్ఎంఎస్ గౌరవ అధ్యక్షురాలు కవిత మాట్లాడుతూ, తెలంగాణ రాకముందు నుంచి సింగరేణి కార్మికుల కోసం పోరాడుతున్నా అని, సింగరేణి అంటే నాకు ఎంతో ప్రాణం అని అందరికీ తెలుసు అని అన్నారు. మనకు కరువులు అన్నం పెట్టింది సింగరేణి అని,కార్మికులకు ప్రకటించిన లాభాల వాటాపై అసంతృప్తి వ్యక్తం చేశారు.ప్రభుత్వ చర్యల కారణంగా లాభాలలో ఒక్కో కార్మికుడికి లక్ష రూపాయల వరకు నష్టం కలిగిందని,కార్మికులను కాపాడుకుంటే సింగరేణి సంస్థకు భవిష్యత్తు ఉంటుందని అన్నారు లాభాల్లో అభివృద్ధి పనుల వాటా తీసేసి మిగిలిన దానిలో వాటా ఇవ్వటమేమిటని మొత్తం గ్రాస్ లాభాల మీద కార్మికులకు బోనస్ ఇవ్వాలన్నారు .సంస్థకు ప్రభుత్వం బకాయి పెట్టిన 43 వేల కోట్లు చెల్లించాలని,సింగరేణిలో కొత్త గనులు ఏర్పాటుచేయకుండా కర్ణాటక లో బంగారు గని,మరోచోట రాగి గని అని వాటిని తవ్వేందుకు డబ్బులు లేవంటూ సింగరేణి సంస్థ ఎల్ఐసీ ని రూ.3 వేల కోట్లు అప్పు అడుగుడు అంటే పద్ధతి ప్రకారం సంస్థను దివాళా తీయించే కుట్ర చేస్తున్నారని ఆరోపించారు.సింగరేణి అంటే నాకెంత ప్రాణమని,తెలంగాణ రాకముందు నుంచి సింగరేణి కార్మికుల కోసం పోరాడుతున్నాని,మనకు కరువులో అన్నం పెట్టింది సింగరేణి తెలిపారు. తెలంగాణ వచ్చాక డిపెండెంట్ ఉద్యోగాలను మళ్లీ సాధించుకున్నామని,కేసీఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఏటా5 గనులు తెరవాలని నిర్ణయించారని అన్నారు.సింగరేణి విషయంలో రాజకీయం జోక్యం ఉండొద్దని, సింగరేణి బెల్ట్ మొత్తం కాంగ్రెస్ నాయకులే గెలిచి కార్మికులకు మంచి చేయకపోగాబీ రౌడీయిజం చేస్తున్నారని.తెలంగాణ ప్రజలు అన్ని గమనిస్తున్నారని ఇలాగే చేస్తే వచ్చేసారి చేస్తే కాంగ్రెస్ ప్రతిపక్షంలో కూరించుంటారని,జాగృతి భవిష్యత్ కార్యాచరణ ఏంటన్నది సింగరేణి ఏరియా నుంచే అందరితో చర్చించి భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తా అని అన్నారు.



## అమృత్ టు స్కీంతో తవ్వకాల ద్వారా చెడిపోయిన రోడ్డు

**ఖానాపూర్ రూరల్ సెప్టెంబర్ 23 సూర్య మేజర్ న్యూస్:**

అమృత్ టు స్కీంతో రోడ్లు అస్తవ్యస్తమవుతున్నాయని ప్రజలు అంటున్నారు. గతంలో బిఆర్ఎస్ హయాంలో జరిగిన మిషన్ భగీరథ పనులతో రోడ్లు



అస్తవ్యస్తంగా తయారైన విషయం అందరికి తెలిసిందే. ఇప్పుడు మళ్లీ అమృత్ టు స్కీం పేరు మీద రోడ్లను ధ్వంసం చేస్తుండడంతో ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. వాహనాలకు ఇబ్బందిగా మారుతుంది అమృత టు స్కీం తీసుకువచ్చినారని ప్రజలంటున్నారు. ఖానాపూర్ పట్టణంలో ఇంటింటికి బోర్ ఉందని, గతంలో సరఫరా చేసిన మిషన్ భగీరథ నీరును ఎవరు వినియోగించలేదని, ఇప్పుడు కూడా ఈ నీటిని ఎవరు వినియోగించుకోరని ప్రజలంటున్నారు. ప్రజలకు నీటి అవసరం లేని చోట అమృత్ టు స్కీం పేరుమీద పైప్ లైన్లు వేయడం ఏమిటని వ్యక్తం చేస్తున్నారు. డ్రైనేజీలు చెడిపోతున్నాయి రోడ్లు ధ్వంసం ఐతున్నాయి అంటున్నారు. అవసరం లేని చోట పైపులైన్ వేస్తూ కోట్ల రూపాయల ప్రజాధనం వృధా చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## మందమర్రి ప్రాంతంలో 50 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు

**- ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తుంది**
**- రాష్ట్ర కార్మిక మంత్రి గడ్డం వివేకానంద**

**మందమర్రి సెప్టెంబర్ 23, సూర్య మేజర్ న్యూస్**

మందమర్రి పట్టణంలో 50 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖామంత్రి గడ్డం వివేకానంద అన్నారు. మంగళవారం పట్టణంలోని బి1 కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ 82 మంది లబ్ధిదారులకు మంత్రి వివేక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తుందని, అర్హత గల ప్రతి లబ్ధిదారుడికి సంక్షేమ ఫలాలను అందించడం జరుగుతుందని తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పదేండ్ల పాలనలో పథకాల పేరుతో వేల కోట్లు దోచుకుందని, అక్రమ కేసులు, అరెస్ట్ లతో కేసీఆర్ రాచరిక పాలన సాగిందని, 60 వేల కోట్లు అప్పును 8 లక్షల కోట్ల అప్పుల రాష్ట్రంగా మార్చిండని 8 లక్షల కోట్ల అప్పు కు 5 వేల కోట్ల వడ్డీని కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లిస్తుందని, కేసీఆర్ తీసుకున్న అనాలోచిత నిర్ణయాలతో తెలంగాణ రాష్ట్ర ఖజానా ఖాళీ అయిందని తెలిపారు. నిరుపేద ప్రజలకు గూడు కల్పించే ఉద్దేశంతో రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గానికి 3 వేల 500 ఇందిరమ్మ ఇండ్లు చొప్పున కేటాయించి అర్హత గల లబ్ధిదారులకు అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అర్హత కలిగి ఉండి ఇందిరమ్మ ఇల్లు మంజూరు కానీ వారు ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు. గత 10 సంవత్సరాలలో అందని రేషన్ కార్డులను అర్హత గల ప్రతి ఒక్కరికి అందించి చౌక ధరల దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేయడం జరిగిందని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 17 లక్షల రేషన్ కార్డులు ఇచ్చామని తెలిపారు. సన్న బియ్యం పంపిణీ కొరకు 9 వేల కోట్ల రూపాయలు ప్రభుత్వం ఖర్చు చేసిందని తెలిపారు. నూతన గనుల ఏర్పాటుపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. మందమర్రి ప్రాంతంలో రహదారులు, మురుగు కాలువల వ్యవస్థను అభివృద్ధి చేసి ప్రజల ఇబ్బందులు తొలగించడం జరిగిందని, 50 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. అమృత్ పథకం ద్వారా మందమర్రి ప్రజలకు శాశ్వత మంచినీటి సౌకర్యం కల్పించడం జరుగుతుందని తెలిపారు. విద్యావ్యవస్థను పటిష్టపరిచే చర్యలలో భాగంగా అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం సదుపాయాలను పూర్తి స్థాయిలో కల్పించి, దాదాపు 10 వేల మంది నిష్ణాతులైన ఉపాధ్యాయులను భర్తీ చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని, ఈ విద్య సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగిందని తెలిపారు. ప్రజా సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం 500 రూపాయలకే రాయితీ గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇండ్లు, 10 లక్షల రూపాయల పరిమితితో రాజీవ్ ఆరోగ్యశ్రీ, ముఖ్యమంత్రి సహాయనిధి, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని, అర్హత గల ప్రతి లబ్ధిదారుడికి అందే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. గత భారాసా ప్రభుత్వం సింగరేణి బొగ్గు గనుల ఆక్షన్ లో పాల్గొనకుండా చేసిందని, దీంతో ఈ ప్రాంత ప్రజలు ఉద్యోగాలు కోల్పోవడం జరిగిందని, కొత్త గనులు రావాలని, కొత్త గనులపై సీఎం మంచి నిర్ణయం తీసుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ పనకంటి సతీష్ కుమార్ శర్మ, మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ గణపతి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నోముల ఉపేందర్ గౌడ్, జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి సొతుకు సుదర్శన్, మండల కాంగ్రెస్ ఇన్చార్జి కడారి జీవన్ కుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గందె రామచందర్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బానోత్ నీలయ్య, మంద తిరుమల్ రెడ్డి సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# శీరాంపూర్ లో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న జాగృతి అధ్యక్షురాలు కవిత

**- సింగరేణి కార్మికులు, మహిళలతో కలిసి బతుకమ్మ పేర్చిన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత**



**- సింగరేణి గ్రాస్ లాభాలపై బోనస్ ప్రకటించాలి**
**- కాంగ్రెస్ ప్రభుత్వ చర్యల కారణంగా ఒక్కో కార్మికుడికి లక్ష నష్టం**
**- సింగరేణిని నష్టాల బాట పట్టించి దివాళా తీయించే కుట్ర**
**- సంస్థకు ప్రభుత్వం బకాయి పెట్టిన రూ. 42 వేల కోట్లు వెంటనే చెల్లించాలి**
**- సింగరేణి విషయంలో ప్రభుత్వ వైఖరి పై ఆగ్రహం**
**- సింగరేణి అంటే నాకెంత ప్రాణమో మీకు తెలుసు**

**శ్రీరాంపూర్, సెప్టెంబర్ 23, సూర్య మేజర్ న్యూస్:**

తెలంగాణ రాకముందు నుంచి సింగరేణి కార్మికుల కోసం పోరాడుతున్నా, మనకు కరువులో అన్నం పెట్టింది సింగరేణి. ఆంధ్ర పాలనలో మనకు ఉద్యోగాలంటే సింగరేణి ద్వారా వచ్చినవే. తెలంగాణ వచ్చాక డిపెండెంట్ ఉద్యోగాలను మళ్లీ సాధించుకున్నాం. సింగరేణి సంస్థకు ఈ ప్రభుత్వం రూ. 42 వేల కోట్ల బకాయిలు పెట్టింది. సింగరేణిలో గనులను తెరవాల్సి ఉన్నప్పటికీ వాటిని పట్టించుకోవటం లేదు. కానీ కర్ణాటక లో ఒక గని, మరోచోట రాగి గనిని తీసుకున్నారు. వాటిని తవ్వేందుకు డబ్బులు లేవంటూ ఎల్ఐసీని రూ. 3 వేల కోట్లు అప్పు అడుగుతున్నారు. అంటే పద్ధతి ప్రకారం సంస్థను దివాళా తీయించే కుట్ర చేస్తున్నారు. సింగరేణి కి ఇవ్వాల్సిన బకాయిలను ప్రభుత్వం చెల్లించాలి. కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతి తగ్గించుకోవాలి. అప్పుడు అన్ని పనులు చేసే అవకాశం ఉంటుంది.

### కార్మికులకు లాభాల్లో వాటా అంటూ... సీఎం బిచ్చం వేశారా?

లాభాల్లో అభివృద్ధి పనుల వాటా తీసేసి మిగిలిన దానిలో వాటా ఇవ్వటమేమిటీ? మొత్తం గ్రాస్ లాభాల మీద కార్మికులకు బోనస్ ఇవ్వాలి. ముఖ్యమంత్రి చర్య కారణంగా ఒక్కో కార్మికుడికి లక్ష రూపాయల నష్టం జరుగుతోంది. సింగరేణిలో చాలా గనులను తెరవాల్సి ఉంది. కేసీఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఏటా 5 గనులు తెరవాలని నిర్ణయించారు. కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణికి ఉన్న గనులను తెరవాల్సి ఉంది. సింగరేణి విషయంలో రాజకీయం జోక్యం ఉండొద్దని కార్మికులు కోరుతున్నారు. సింగరేణి బెల్ట్ మొత్తం కాంగ్రెస్ నాయకులే గెలిచారు. కార్మికులకు మంచి చేయకపోగా...రౌడీయిజం చేస్తున్నారు. తెలంగాణ ప్రజలు అన్ని గమనిస్తున్నారు. ఇలాగే చేస్తే కాంగ్రెస్ మళ్లీ గెలవదు. సరైన సమయంలో కాంగ్రెస్ కు కచ్చితంగా బుద్ధి చెబుతారు. జాగృతి భవిష్యత్ కార్యాచరణ ఏంటన్నది సింగరేణి కార్మికులు నిర్ణయించాలి. నా ఒక్కరి కోసం ఏ నిర్ణయం తీసుకోను. అందరితో చర్చించి భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తా అని అన్నారు.



## ఐఎఫ్టియు ఆధ్వర్యంలో సింగరేణి కాంటాక్ట్ కార్మికులు నల్ల బ్యాడ్జీల తో నిరసన

**రామకృష్ణాపూర్, సెప్టెంబర్ 23, సూర్య మేజర్ న్యూస్**

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన లాభాల్లో సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు తీవ్రమైన అన్యాయం జరిగిందనీ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టియు రాష్ట్ర కమిటీ నిరసన కార్యక్రమాన్ని ప్రకటించింది. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మంగళవారం రామకృష్ణాపూర్ లోని సివిల్ డిపార్ట్మెంట్ కార్యాలయం వద్ద కాంట్రాక్ట్ కార్మికులు నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలియజేయడం జరిగింది. సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ డివిజన్ నాయకులు నడిగోట శంకర్, మంద శంకర్ లు మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన లాభాల్లో కాంట్రాక్ట్ కార్మికులకు తీవ్రమైన అన్యాయం జరిగింది అన్నారు. సింగరేణి సంస్థకు వచ్చిన 6094 కోట్ల లాభాల్లో కాంట్రాక్టు కార్మికుల శ్రమ ఉంది సింగరేణి కాంటాక్ట్ కార్మికులు పర్మనెంట్ కార్మికులతో సమానంగా విధులు నిర్వహిస్తున్నారు. పర్మినెంట్ కార్మికులకు 1,95,610/- రూపాయలను ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్ట్ కార్మికులను 5500/- రూపాయలను ప్రకటించడం. అంటే కాంటాక్ట్ కార్మికులను మోసం చేయడమే. సింగరేణిలో గుర్తింపు సంఘం ఏఐటియుసి, ఐఎన్టియుసి ప్రాతినిత్య సంఘులు కాంట్రాక్ట్ కార్మికులకు ఏమాత్రం లాభాల వాటా పెంచడానికి ప్రయత్నం చేయలేదు. ఏదైనా చేస్తే మేమే చేయాలి అంటూ కాంట్రాక్ట్ కార్మికుల దగ్గరికి వచ్చి మీటింగ్ లు పెట్టే ఏఐటీయూసీ, ఐఎన్టియుసి నాయకులు కాంట్రాక్టు కార్మికుల పక్షాన ఎందుకు మాట్లాడలేదు. కనీసం పదివేల రూపాయలైనా ఎందుకు ఇప్పించలేదో కాంటాక్ట్ కార్మికులకు సమాధానం చెప్పాలనీ అన్నారు



ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ డివిజన్ నాయకులు సూర్య ప్రకాష్, రామస్వామి నిరంజన్ రాజన్న అప్పారావు, జక్కుల శ్రీను, బచ్చల రాణి,మేరుగు నర్సమ్మ, ఎ మహేష్, పెరక మహేందర్, కాంట్రాక్ట్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## వైద్య రంగ బలోపేతానికై ప్రభుత్వం కృషి

**-జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**లక్షెట్టిపేట, సెప్టెంబర్ 23, సూర్య మేజర్ న్యూస్**

ప్రభుత్వం వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ ప్రజా సంక్షేమం దిశగా చర్యలు చేపడుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని లక్షెట్టిపేట మండల కేంద్రంలో గల 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి ఆసుపత్రిలోని వార్డులు, ల్యాబ్, రిజిస్టర్లు, మందుల నిల్వలు, పరిసరాలను మండల తహసిల్దార్ దిలీప్ కుమార్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. ప్రభుత్వం వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేయడంతో పాటు అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో అవసరమైన వైద్యులు, ఇబ్బందిని నియమించి మందులను అందుబాటులో ఉంచి ప్రజల సంక్షేమం కొరకు తగు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ క్రమంలో వైద్యులు, సిబ్బంది విధుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఆసుపత్రి పరిధిలో కొనసాగుతున్న క్యాంటీన్, మార్చురీ గదుల నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అనంతరం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి పాఠశాలలు కొనసాగుతున్న పనులను పరిశీలించారు. దసరా సెలవులు ముగిసి పాఠశాల ప్రారంభం లోపు పనులు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. మున్సిపల్ కమిషనర్ విజయ్ కుమార్ తో కలిసి అమృత్ 2.0 పథకంలో నీటి ట్యాంకుల ద్వారా నిరంతరం త్రాగునీటిని అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, అంతర్గత రహదారులు, మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని, నివాస ప్రాంతాలలో పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రతి ఇంటికి శుద్ధమైన త్రాగునీటిని సరఫరా చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. సీజనల్ వ్యాధుల నియంత్రణలో భాగంగా పాటించవలసిన జాగ్రత్తలపై ప్రజలకు వివరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల ఆరోగ్య సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల బ్యూరో,సూర్య మేజర్ న్యూస్ :**

ప్రభుత్వ పాఠశాలలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థుల ఆరోగ్య పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. యాదయ్య, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి పురుషోత్తం, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అనిత, జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి, జిల్లా మేనేజర్ శ్రీకళ, మండల విద్యాధికారులు, అసిస్టెంట్ ఇంజనీర్లతో ప్రధానమంత్రి పోషణ్ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన పథకం నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పిల్లలకు పౌష్టికాహారం అందజేయాలని, వారి ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. జిల్లాలోని 747 పాఠశాలలో చదువుతున్న 34 వేల 818 మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం క్రింద మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందించడంతో పాటు రోజు విడిచి రోజు కోడిగుడ్డు అందించడం జరుగుతుందని తెలిపారు. 1 నుండి 8వ తరగతి విద్యార్థులకు సంబంధించిన మధ్యాహ్న భోజన పథకం చెల్లింపులు జూలై - 2025 వరకు జరిగాయని, మిగతా పెండింగ్ లో ఉన్న బిల్లులు త్వరలోనే చెల్లించడం జరుగుతుందని, పథకానికి సంబంధించిన బిల్లులు ఎప్పటికప్పుడు సమర్పించాలని తెలిపారు. జిల్లాలో దాదాపు 78 శాతం విద్యార్థులు మధ్యాహ్న భోజన పథకం కింద లబ్ధి పొందుతున్నారని, 100 శాతం విద్యార్థులకు అందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో 11 శాతం శాతం పాఠశాలలలో మాత్రమే కిచెన్ గార్డెన్స్ అందుబాటులో ఉన్నాయని, పాఠశాలలలోని ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానిక ప్రజల భాగస్వామ్యంతో కిచెన్ గార్డెన్స్ (స్కూల్ న్యూట్రిషన్ గార్డెన్) ఏర్పాటు చేసేలా కృషి చేయాలని తెలిపారు. పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మధ్యాహ్న భోజన పథకం సంబంధిత రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించాలని, నాణ్యమైన నిత్యవసర సరుకులను వినియోగించాలని, ఆహారాన్ని వేడి వేడిగా విద్యార్థులకు అందించాలని తెలిపారు. జిల్లా విద్యాధికారి, మండల విద్యాధికారులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు తమ పరిధిలోని పాఠశాలను సందర్శిస్తూ మధ్యాహ్నం భోజన పథకం నిర్వహణపై పర్యవేక్షించాలని తెలిపారు. గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో వంటశాల, ప్రహరీ గోడల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు తరచుగా వైద్య పరీక్షలు చేయాలని, ఎత్తు, బరువు, కొలతలు సేకరించి స్టూడెంట్ హెల్త్ కార్డు సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. వంట మనుషులు, సహాయకులు వంట చేసే సమయంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, వంట చేయడానికి నాణ్యమైన సామాగ్రి, తాజా కూరగాయలను వినియోగించాలని తెలిపారు. ఫుడ్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వడ్డించే ఆహారం నాణ్యత, పోషక ప్రమాణాలను పరీక్షించాలని తెలిపారు. జిల్లాలో భవిత సెంటర్లు, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలు, బెల్లంపల్లి అకాడమీ బ్లాక్ సంబంధించి నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, సమగ్ర శిక్ష అభియాన్ నిధులను సక్రమంగా వినియోగించుకోవాలని తెలిపారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలలో విద్యార్థినుల సంఖ్య పెంపొందించాలని, కావలసిన సౌకర్యాలను కల్పించడం జరుగుతుందని తెలిపారు. కె.జి.బి.వి.లు, ఆశ్రమ పాఠశాలలపై ప్రత్యేక దృష్టి సాధించాలని, విద్యార్థులు తెలుగు ఖచ్చితంగా నేర్చుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కొత్తగా నియమించబడిన ఉపాధ్యాయుల పనితీరును సమీక్షించాలని విద్యాశాఖ అధికారిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వివిధ వైద్య పద్ధతులకు ఆద్యం

# “ఆయుర్వేద వైద్యం”

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల,సెప్టెంబర్ 23, సూర్య మేజర్ న్యూస్ :**

ప్రపంచంలోని వివిధ వైద్య పద్ధతులకు భారతీయ ఆయుర్వేద వైద్యం ఆద్యం పోసిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం 10వ




ఆయుర్వేద దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని మాత శిశు ఆసుపత్రిలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ఆర్.ఎం.ఓ. భీష్మ, ప్రభుత్వ ఆసుపత్రి పర్యవేక్షకులు హరిశ్చంద్రారెడ్డి లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ రకాల వైద్య పద్ధతులకు భారతీయ ఆయుర్వేద వైద్యం పునాది లాంటిదని అన్నారు. నాచురోపతి, యునాని, యోగ ఇతర అనేక పద్ధతులను వినియోగించి అనేక రకాల వ్యాధులను తగ్గించడం జరుగుతుందని తెలిపారు. ఆయుర్వేద పద్ధతుల ద్వారా దీర్ఘకాలిక వ్యాధులను నియంత్రించవచ్చని, ప్రతి నిత్యం యోగా చేయడం ద్వారా దైనందిన జీవితంలో ఆరోగ్యంగా ఉంటామని తెలిపారు. జిల్లాలో ఆయుష్ వైద్యాధికారులు అందుబాటులో ఉన్నారని, మధుమేహం, రక్త పోటు, వివిధ రకాల వ్యాధులకు వైద్య చికిత్సలు అందించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉదయం నడకతో ఆరోగ్యం పదిలం - ఆరోగ్య వంతమైన జీవితానికి నడక, వ్యాయామం తప్పనిసరి

**ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్ :**

ప్రతిరోజు ఉదయం నడకతో ఆరోగ్యాన్ని పెంచుకోవచ్చని వైద్యులు సూచిస్తున్నారు. నడకతోనే అనేక ప్రయోజనాలు ఉన్నాయని తెలుస్తుంది. ఏ వయసు వారైనా ఉదయం పూట కనీసం రెండు నుంచి మూడు కిలోమీటర్ల పైగా నడవడంతో తమ తమ ఆరోగ్యాన్ని మెరుగు పరుచు కోవచ్చు అని వైద్యులు సూచిస్తున్నారు. నడకతో ఒత్తిడి తగ్గడంతో పాటు, రక్తపోటు తగ్గడం, కండరాల దృఢంగా మారడం, చురుకుదనాన్ని పెంచడం, ఒత్తిడిని తగ్గించడం, కొవ్వు కలిగి మంచి శరీరాకృతి వస్తుందని తద్వారా ఆయుష పెంచుతుందని, ఇలా అనేక ప్రయోజనాలు ఉంటాయి. పట్టణంలో చాలామంది ఉదయం పూట నడక , యోగ వ్యాయామం చేస్తూ కనిపిస్తున్నారు. ఉదయం సాయంత్రం నడకతో ఆరోగ్యాన్ని మెరుగు మెరుగుపరచుకోవచ్చు అన్నది వైద్యులు , వ్యాయామ నిపుణులు సూచిస్తున్నారు.

### ఉదయం, సాయంత్రం నడకతో ఎంతో మేలు

ఉదయం త్వరగా లేచి వాకింగ్ కి వెళ్లేందుకు బద్ధకం అడ్డు వస్తుంది. వాకింగ్ కు వెళ్లాలని అనుకుంటూనే ఉదయం లేవడానికి వెనుకాడుతుంటారు. అలా కాకుండా ఉదయం సూర్యోదయానికి ముందే లేచి, కాలకృత్యాలు తీర్చుకొని నడకకు వెళ్లి , సూర్యోదయ సమయంలోను వాకింగ్ చేస్తూ ఉంటే మంచి ఆరోగ్యాన్ని పొందే అవకాశం ఉంది అనే విషయాన్ని వైద్యులు, పెద్దలు సూచిస్తున్నారు . ఆరోగ్య సమస్యలు మీద పడ్డాక తప్పదు అనుకుంటూ నడక ప్రారంభిస్తుంటారు చాలా మంది. ఇలా కాకుండా బద్ధకాన్ని వీడి రోజూ ఉదయం అన్ని వయసుల వారు ఉదయపు నడక ను అలవాటు చేసుకుంటే ఆరోగ్య సమస్యలు చాలా వరకు దూరమవుతాయి

### గ్రౌండ్‌లో,మున్సిపల్ పార్కులో యువకులు,పెద్దలు,మహిళలు

ఖానాపూర్ పట్టణంలోని ఎంపీడీవో ఆఫీస్‌కు ఎదురుగా ఉన్న గ్రౌండ్ కాలినడకకు, రన్నింగ్ కు అనువుగా ఉండడంతో ఉదయమే పట్టణ వాసులు కాలినడకకు వస్తుంటారు. యువకులు ఉద్యోగ అన్వేషణలో పరుగు వ్యాయామంతో కషారత్తు చేస్తుంటారు. అనంతరం మున్సిపల్ పార్కులో యోగా, వ్యాయామాలు చేస్తుంటారు. అన్ని వయసుల వారు, మహిళలు, పురుషులు కాలినడకకు వెళ్తున్నడంతో ఉదయం పూట పట్టణం ప్రధాన రోడ్డు నుండి గ్రౌండ్ వరకు అంత సందడిగా ఉంటుంది.

### ఆరోగ్య వంతులు అవ్వాలంటే నడక తప్పనిసరి - పెద్ది మల్లేష్, నాని ఫ్యాషన్, తర్లపాడ్ , ఖానాపూర్

మనుషులు శారీరకంగా దృఢంగా ఉన్నప్పుడే, మానసికంగానూ దృఢంగా ఉంటారు. నడక , వ్యాయామం, సైక్లింగ్ , యోగాల వలనే అందరూ ఆరోగ్యంగా ఉండగలుగుతారు. ప్రతిరోజు ఉదయం నడకను దినచర్యగా అలవాటు చేసుకోవాలి. ఆరోగ్యవంతమైన జీవితం కోసం వ్యాయామం , నడక తప్పనిసరి. ఎలాంటి వ్యాధులు రాకముందే ప్రతిరోజు నడక, యోగ వ్యాయామం, చేయడం వలన సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండవచ్చు.

## దేగామ గ్రామంలో సంపూర్ణ మద్య పాన నిషేధం

### - జిల్లా ఎస్ పి, జిల్లా అబ్కారీ అధికారులకు. వినతి పత్రాలు

**ఇచ్చోడ సూర్య మేజర్ న్యూస్**

బెల్టు షాపులు ఉన్నందున, పొద్దునే లేవగానే మందు తాగడం వల్ల ఎన్నో కుటుంబాలు ఆర్థికంగా నష్ట పోతున్నారు. యువత గ్రాగుడు కు బానిస జీవితాలను నాశనం చేసుకుంటున్నారని రాజకీయాలకు అతీతంగా మద్యం అమ్మకాలను నిలిపి వేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. ఆదిలాబాద్ జిల్లా లోని బజార్ హత్నూర్ మండలంలోని దేగాను గ్రామంలో రెండు రోజుల క్రితం రాజకీయాలకు అతీతంగా గ్రామస్తులు గ్రామ పంచాయతీ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. గ్రామంలో సుమారు ఏడు ఎనిమిది బెల్టు దుకాణాలు ఉన్నాయి.కిరాణా దుకాణాలలో సైతం బాహాటంగా మద్యం విక్రయాలు చేస్తుంటారు.. దీంతో కిరాణా దుకాణాలకు వచ్చే మహిళలు, పిల్లలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇటీవల తాగుడుకు బానిసగా మారి ఒక్కరుదారు మద్యం త్రాగి, మందు నిషలో క్రిమి సంహారక మందులు సేవించినట్లు ప్రచారం జరుగుతోంది.గ్రామంలో పూర్తిగా మద్యం నిషేధాని పాటించారు. జిల్లా ఎస్ పి కి, అబ్కారీ జిల్లా అధికారిని కి గ్రామ ప్రజలు వినతి పత్రం లను ఇచ్చారు. తమ గ్రామంలో మద్య పాన నిషేధానికి అధికారులు సహకరించాలని కోరారు. గ్రామంలో మద్యపానం నిషేధం పట్ల గ్రామ మహిళలు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు

## పొరుగు సేవల పద్ధతిన పోస్టుల భర్తీకి దరఖాస్తుల స్వీకరణ - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 23, సూర్య మేజర్ న్యూస్ :**

పొరుగు సేవల పద్ధతిన జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో




6 నెలలు (మార్చి 31, 2026) వరకు పని చేసేందుకు అర్హత గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 1 పబ్లిసిటీ అసిస్టెంట్ ఫోటోగ్రాఫర్, 1 వీడియో కెమెరామెన్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని, ఫోటోగ్రాఫర్ పోస్టుకు 10వ తరగతి సమానమైన విద్యార్హత కలిగి ఉండి పరపతి కలిగిన ఫోటో స్టూడియో నందు 5 సంవత్సరాలు పనిచేసిన అనుభవం ఉండాలని, వీడియో కెమెరామెన్ పోస్టునకు ప్రభుత్వ గుర్తింపు పొందిన సంస్థల నుండి సినిమాటోగ్రఫీ డిప్లొమా సమాన అర్హత కలిగి ఉండాలని తెలిపారు. ఈ నెల 26 -09-2025 వ తేదీలోగా అర్హత గల అభ్యర్థులు తగు ధ్రువపత్రాలు జత చేసి దరఖాస్తులను జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయ పనివేళలలో సమర్పించాలని తెలిపారు. ఆసక్తి, అర్హత కల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## పంచాయతీ సెక్రటరీ పై కేసు నమోదు- రూరల్ సీఐ

**ఆదిలాబాద్, సూర్య మేజర్ న్యూస్**

ఆదిలాబాద్ రూరల్ మండలం జందాపూర్ గ్రామంలో ఉదయం సమయంలో జందాపూర్ గ్రామపంచాయతీ సెక్రటరీ సుల్తానా బేగం నిర్లక్ష్యంగా వాహనాన్ని నడిపి ఎస్సీ కాలనీ నందుగల బతుకమ్మ గద్దె పైనుండి వాహనాన్ని తీసుకువెళ్లడంతో మహిళలతో నిర్లక్ష్యంగా సమాధానం చెబుతూ, మహిళల పట్ల బతుకమ్మ పట్ల దుర్భాషలాడిన సంఘటనపై మహిళల ఫిర్యాదుతో ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ నందు పంచాయతీ సెక్రెటరీ సుల్తానా బేగంపై సోమవారం కేసు నమోదు చేసి, విచారణ చేపట్టడం జరుగుతుందని ఆదిలాబాద్ రూరల్ సీఐ కె ఫణిధర్ తెలియజేశారు. ఈ ఘటనపై మహిళా పై, శాఖ పరంగా మహిళ పై అధికారులకు నివేదికను పంపనునట్లు తెలిపారు. నిర్లక్ష్యంగా వాహనాలు నడిపి ఇతరులకు ప్రమాదం కలిగేలా మరియు సాంప్రదాయంగా జరుగుతున్నటువంటి పండుగలను అవమానించేలా ప్రవర్తించిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎస్సై విష్ణువర్ధన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదానికి గురైన కాంగ్రెస్ నేత బంధువును పరామర్శించిన శ్రీకాంత్ రెడ్డి

**సిరికొండ సెప్టెంబర్ 23 సూర్య మేజర్ న్యూస్**

సిరికొండ మండల కేంద్రానికి చెందిన మండల కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి బొడ్డు నవీన్ మామ సంటి నర్సింలు మంగళవారం జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. ఈ విషయాన్ని తెలుసుకున్న కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొరంచు శ్రీకాంత్ రెడ్డి రిమ్స్ ఆస్పత్రిలో గాయపడిన నర్సింలును పరామర్శించారు. ఈ సందర్భంగా రిమ్స్ డైరెక్టర్, వైద్యాధికారులతో మాట్లాడి నర్సింలు ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. ఆయనకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. శ్రీకాంత్ రెడ్డి వెంట మావల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ధర్మపురి చంద్రశేఖర్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## అక్టోబర్ 7న పోలీసు వాహనాల విడిభాగాలకు వేలంపాట.-రిజర్వ్ ఇన్స్పెక్టర్ ఎంటిఓ టి మురళి

**ఆదిలాబాద్, సూర్య మేజర్ న్యూస్**

జిల్లాలోని పోలీసు వాహనాలకు సంబంధించి స్పేర్ పార్ట్స్ కు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ ఆదేశాల మేరకు బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు పోలీసు శాఖ రిజర్వ్ ఇన్స్పెక్టర్ టి మురళి ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా అన్ సర్వీస్‌అబుల్ స్పేర్ పార్ట్స్ (విడిభాగాలు) ఒక లాట్, బ్యాటరీలు, టైర్లు, వాడిన ఇంజన్ ఆయిల్ లకు అక్టోబర్ 7వ తారీకు రోజున ఉదయం 10 గంటలకు స్థానిక పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు బహిరంగ వేలం వేయబడునని తెలియజేశారు. ఆసక్తి గలవారు వివరాలకు రిజర్వ్ ఇన్స్పెక్టర్ టి మురళి 8712659962 ఈ నెంబర్ కు సంప్రదించగలరని తెలియజేశారు.

# ఆసుపత్రి నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**
జిల్లా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం చేపట్టిన సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఐ.బి. ప్రాంతంలో చేపట్టిన సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి



భవన నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 300 కోట్ల రూపాయల వ్యయంతో 650 పడకలతో చేపట్టిన సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణాన్ని వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజల సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం వైద్య రంగాన్ని బలోపేతం చేసే దిశగా జిల్లా కేంద్రంలో ఆసుపత్రి నిర్మాణాన్ని చేపట్టడం జరిగిందని తెలిపారు. అనంతరం రాజస్వమండల అధికారి కార్యాలయాన్ని ఆర్.డి.ఓ. శ్రీనివాస్‌రావుతో కలిసి ఆకస్మికంగా సందర్శించి జాతీయ రహదారి 63 నిర్మాణంలో భాగంగా కొనసాగుతున్న పనుల పురోగతి వివరాలను పరిశీలించారు. జాతీయ రహదారి విస్తరణలో భాగంగా భూములు కోల్పోయిన అర్హులైన బాధితులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం నష్టపరిహారం అందించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. కార్యాలయానికి వచ్చిన అర్జీదారులతో మాట్లాడి వారు వచ్చిన పనుల వివరాలను తెలుసుకున్నారు. వివిధ పనుల నిమిత్తం కార్యాలయానికి వచ్చే ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా త్రాగునీరు, ఇతర ఏర్పాట్లు చేయాలని, దరఖాస్తులను నిబంధనలకు లోబడి త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అవసరం మేరకు యూరియా పంపిణీ చేయాలి

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల,సెప్టెంబర్ 23, సూర్య మేజర్ న్యూస్ :**
జిల్లాలో సాగు అవుతున్న పంటకు అవసరం మేరకు యూరియా పంపిణీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.



మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా వ్యవసాయ, సహకార శాఖల అధికారులతో యూరియా నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సాగు అవుతున్న పంటకు రైతులకు అవసరం మేరకు పంపిణీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పరిధిలో సాగు అవుతున్న భూమి విస్తీర్ణానికి అనుగుణంగా రైతులకు యూరియా పంపిణీ చేయాలని తెలిపారు. రైతులు ముందస్తుగా యూరియా నిలువ చేసుకోకుండా అవసరం మేరకు మాత్రమే తీసుకొని వినియోగించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల నిర్మాణంలో పర్యావరణ అనుమతులు తప్పనిసరి : జిల్లా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.

**నిర్మల్ ప్రతినిధి సెప్టెంబర్ 23, సూర్య మేజర్ న్యూస్.**
అభివృద్ధి పనుల నిర్మాణంలో పర్యావరణ అనుమతులు తప్పనిసరిగా




తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.మంగళవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో సంబంధిత శాఖల అధికారులతో ఆమె జిల్లా సర్వే రిపోర్ట్ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో రానున్న రోజుల్లో చేపట్టబోయే వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి ముందుగానే పర్యావరణ అనుమతులు తీసుకోవాలని అన్ని శాఖల అధికారులకు సూచించారు. ప్రాజెక్టులు, రోడ్లు, గనులు, నీటిపారుదల పనులు, అటవీ అభివృద్ధి, పంచాయతీరాజ్, రోడ్లు& భవనాలు వంటి శాఖల్లో చేపట్టే పనులకు అనుమతులు లభించిన వెంటనే నిర్మాణ పనులు వేగంగా ప్రారంభమవుతాయని, ఆలస్యం లేకుండా సకాలంలో పూర్తి చేసుకోవచ్చని తెలిపారు. అలాగే అనుమతుల సమస్యల వల్ల పనులు నిలిచిపోకుండా, ముందస్తుగానే ప్రణాళికలు సిద్ధం చేసుకుని సంబంధిత శాఖల మధ్య సమన్వయం పెంచుకోవాలని సూచించారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తే పనుల నిర్మాణాలు వేగవంతంగా పూర్తవుతాయని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ సమావేశంలో ఆర్డీవో రత్నకళ్యాణి, సిపిఓ జీవరత్నం, జిల్లా సర్వే రిపోర్ట్ కమిటీ సభ్యులు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రియునిక్ కంపెనీ ఒప్పంద పత్రాలు అందజేత

**దస్తురాబాద్, సెప్టెంబర్ 23 ,సూర్య మేజర్ న్యూస్ :**
మండలంలోని అన్ని గ్రామాలలో ఆయిల్ ఫామ్ పంట పండించే రైతులు ఆయిల్ ఫామ్ పంటనీ ప్రియునిక్ కంపెనీ కి అమ్మాలని ఒప్పంద పత్రాలను ప్రియునిక్ ఏరియా మేనేజర్ నవీన్, వ్యవసాయ విస్తరణ అధికారి తిరుపతి చేతులమీదుగా రైతులకు రైతు వేదిక లో అందజేశారు.ఇందులో రైతులు లక్ష్మి రాజం, లక్ష్మణ్, సంతోష్, లక్ష్మి నారాయణ, కమలాకర్ తదితరులు ఉన్నారు.



## ఉచిత వైద్య శిబిరం అభినందనీయం

## ..జిల్లా కలెక్టర్ రాజర్షి షా

### ప్రజలు నాటువైద్యానికి దూరంగా ఉండాలి

### ..జిల్లా ఎస్పీఅఖిల్ మహాజన్.

**గుడిహత్నూర్ సెప్టెంబర్ 23 మేజర్ సూర్య న్యూస్:**
జై దేవి మెడికల్ యజమాని గిత్తే మదన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు.మంగళవారం మండలంలోని పాత తోషం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరానికి జిల్లా కలెక్టర్ రాజర్షి షా మరియు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ముఖ్య అతిథులుగా హాజరై వైద్య



శిబిరాన్ని ప్రారంభించారు.కలెక్టర్ రాజర్షి షా , జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ను గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు.ఈ వైద్య శిబిరంలో నిపుణులైన వైద్యులచే బిపి, షుగర్ వైరల్ జ్వరాలు, రక్త పరీక్షలు అన్ని రకాల వ్యాధులకు పరీక్షలు చేసి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మండల ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రులు, రిమ్స్ సేవలను ఉచితంగా సద్వినియోగించుకొని రోగాల బారిన పడకుండా ఉండాలన్నారు. అనారోగ్య బారిన పడిన తన తల్లిదండ్రులను రిమ్స్ ఆసుపత్రి లో వైద్యం అందించడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు.గ్రామ ప్రజలు నాటువైద్యానికి దూరంగా ఉండాలని, నాటువైద్యంపై ఆధారపడితే ప్రాణాలకే ప్రమాదం అని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు.వ్యాధులు వచ్చినప్పుడు ఆధునిక వైద్య విధానాలను అనుసరించాలని ముఖ్యంగా బాబాలను మంత్రాలను ఎట్టి పరిస్థితుల్లో నమ్మొద్దని తీవ్రమైన అనారోగ్యం బారిన పడినప్పుడు ఆలస్యం చేయకుండా ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాలన్నారు. ఆదివాసి ప్రాంతాలలో నాటు వైద్యం మూఢనమ్మకాల ప్రభావం ఎక్కువ ఉంటుందన్నారు. రైతులు తమ పంట పొలాలలో డబ్బులకు ఆశపడి గంజాయి సాగు చెయకూడదన్నారు. గంజాయి సాగు చేసి పోలీసులకు పట్టుబడి తమ చేతులారా తమ పరువును పోగొట్టుకోవద్దన్నారు. యువకులు చెడు అలవాటులకు దూరంగా ఉండి మంచిగా చదువుకొని తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని సూచించారు. జై దేవి మెడికల్ యజమాని గిత్తే మదన్ భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు డిఎంహెచ్ మనోహర్, తాహసిల్దార్ కవిత రెడ్డి, మండల వైద్యాధికారి డాక్టర్ శ్యాంసుందర్,గ్రామ పటేల్ ఉర్వేత గోవింద్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### సీనియర్ సిటిజన్స్ డే కేర్ సెంటర్ ను

## మరింత అభివృద్ధి చేద్దాము

### - జిల్లా మహిళా,పిల్లల,వికలాంగుల ,వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారి రావూస్ ఖాన్

**మంచిర్యాల టౌన్,సెప్టెంబర్23,సూర్య మేజర్ న్యూస్:**
మంచిర్యాల కేంద్రంలోని సీనియర్ సిటిజన్స్ డే కేర్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ పర్యవేక్షణ, సహకారంతో మరింత అభివృద్ధి చేద్దామని జిల్లా మహిళా,పిల్లల,వికలాంగుల,వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారి రావూస్ ఖాన్ అన్నారు . జిల్లా కేంద్రంలోని కాలేజి రోడ్డులోగల సీనియర్ సిటిజన్స్ డే కేర్ సెంటర్ ను సంక్షేమ శాఖ అధికారి రావూస్ ఖాన్ సందర్శించారు .ఈ డే కేర్ సెంటర్‌లో ఉన్న సదుపాయాలను,లేని సదుపాయాలను, కావలసిన సౌకర్యాల కోసం పరిశీలన చేశారు.సీనియర్ సిటిజన్స్ డే కేర్ సెంటర్ కార్యవర్గం ఆయనకు స్వగతం పలికారు.అక్కడి పరిస్తితులను, కావలసిన సౌకర్యాలు,సదుపాయాలను సంక్షేమ శాఖ అధికారికి వివరించారు .ఈ సీనియర్ సిటిజన్స్ డే కేర్ సెంటర్‌ను గత 8 సంవత్సరాల క్రితం నుంఛి నిర్వహించుకోవడం జరుగుతుంది.ఇటీవల మన రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఉత్తర్వుల ప్రకారం డే కేర్ సెంటర్‌లో దాదాపు అన్ని వసతులు ఉన్నాయి, కానీ మరికొన్ని వసతులను ఏర్పాటు చేయాలని మా విన్నపము . బిల్డింగ్ లోపలి భాగంలోని ఫ్లోరింగ్ టైల్స్,పక్కటైల్స్ రిపేరు చేయాలి , కిటికీలు,తలుపులు మార్చాలి,అటాచ్డ్ బాత్రూం స్థానంలో వంటగదిని నిర్మించాలి, బిల్డింగ్ వెనుక ఉన్న గోతులను మట్టి పోసి లెవెలింగ్ చేయాలి . షెడ్ నిర్మించి అందులో మినీ జిమ్ పరికరాలను ఏర్పాటు చేయాలి, ప్రస్తుతం ఉన్న జిమ్ పరికరాలను రిపేరు చేయాలి,ఆఫీస్ చుట్టూ ప్రహరీ గోడను నిర్మించాలి,మున్సిపాల్టీకి సంబంధించిన నాలాలు నిర్మించాలి.దాదాపు 40 సంవత్సరాల క్రితం నిర్మించిన భవనం కాబట్టి రూఫ్ టాప్ ఫ్లోరింగ్ చేయాలి , పాత ఓవర్ హెడ్ ట్యాంక్‌ను తీసివేసి కొత్తగా సింటెక్స్ ట్యాంక్‌లను ఏర్పాటు చేయాలని కోరాము. ఆఫీస్ మేన్ గేట్ నుంఛి వరండా వరకు షెడ్‌ను నిర్మించి ఫ్లోరింగ్ టైల్స్ వేయాలని,ఆఫీస్ ఆవరణలో ఉన్న దానికి అదనంగా పచ్చదనంతో పూలచెట్లు మూలికలకు సంబంధించిన చెట్లు పెట్టాలని కోరడం జరిగింది వీటిని కలెక్టర్ దృష్టికి తెసుకు వెళ్లి తనవంతు సహకారం అందించనున్నట్లు సంక్షేమ శాఖ అధికారి హామీ ఇచ్చారు .ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ డే కేర్ సెంటర్ కార్యవర్గం అధ్యక్ష, కార్యదర్శులు ఎన్.వెంకటేశ్వర్లు,ఈ.మహేందర్ రాజు,గౌరవ సలహాదారు రాళ్లబండి రాజన్న, పోచయ్య .రాజిరెడ్డి ,హనుమంత రావు, కే.ఎం.ఎస్ రెడ్డి,పాపారావు ,దేవిదాసు రాజి రెడ్డి, ప్రభాకర్, సింగ రాజయ్య, మల్లేశం, నరేంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక సూర్య www.suryaa.com

బుధవారం 24 సెప్టెంబర్ 2025

## సీలింగ్ ఫ్యాన్ కు ఉరి వేసుకుని యువకుడు ఆత్మహత్య

**ఖానాపూర్ టౌన్ సెప్టెంబర్ 23 సూర్య మేజర్ న్యూస్**

ఖానాపూర్ మండలం బీర్ నంది గ్రామానికి చెందిన కొండవీని శ్రావణ్ ఇంట్లో ఎవరు లేని సమయంలో సీలింగ్ ఫ్యాన్ కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. వివరాల్లోకి వెళితే కొండవీని రాజేందర్ కుమారుడు కొండవీని



శ్రావణ్ ను గతంలో కరీంనగర్ లోని డిఫెన్స్ కాలేజీలో చేర్పించగా అక్కడ డోలో 650 టాబ్లెట్స్ మింగి ఆత్మహత్య ప్రయత్నం చేసినాడు. అక్కడి నుండి ఆయనను తీసుకువచ్చి నిర్మల్ లోని వశిష్ట కాలేజీలో జాయిన్ చేసినారు. మంగళవారం రోజు యూరియా బస్తాను పొలంలో వేసి రమ్మని తండ్రి కోరగా, తండితో గొడవ పడినాడు. తల్లిదండ్రులు పొలం పనులకు వెళ్లిన తర్వాత సీలింగ్ ఫ్యాన్ కు చీర సహాయంతో ఉరివేసుకొని చనిపోయినాడు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాహుల్ గైక్వాడ్ తెలిపినారు.

## బుద్ధికొండ హనుమాన్ ఆలయం వద్ద షెడ్డు వేయించిన ఆడే గజేందర్

**నేరడిగొండ సెప్టెంబర్ 23 సూర్య మేజర్ న్యూస్:**

మండలంలోని బుద్ధి కొండ గ్రామపంచాయతీలోని హనుమాన్ ఆలయం వద్ద నూతన షెడ్డును వేయించి ఆడే గజెందర్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆడి గజెందర్ ని బుద్ధికొండ గ్రామస్తులు



సన్మానించారు. అడిగిన వెంటనే షెడ్డు వేయించినందుకు ఆడే గజేందర్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ మీకు ఇలాంటి అవసరం ఉన్న ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ఏ అవసరం ఉన్న తన దృష్టికి తీసుకొస్తే తప్పకుండా పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## మతిస్థిమితం లేని వ్యక్తి మృతి

**ఖానాపూర్ టౌన్ సెప్టెంబర్ 23 సూర్య మేజర్ న్యూస్**

గాంధీనగర్ కు చెందిన కత్తెరపాక శ్రీనివాస్ అనే వ్యక్తి మతిస్థిమితం లేక అటు ఇటు తిరుగుతూ ఐదు రోజుల క్రితం గాంధీనగర్ శివారులో గల పొలాలలో శవమై కనిపించినాడు. పొలం పనులకు వెళ్లిన వ్యక్తులకు కుళ్లిపోయిన దుర్వాసన రావడంతో అటుగా వెళ్లి చూసినారు. అక్కడ కత్తెరపాక శ్రీనివాస్ శవమై కనిపించడంతో పోలీసులకు సమాచారం అందించినారు.



ఇతడికి మతిస్థిమితం లేక అటు ఇటు తిరుగుతూ డబ్బులు అడుక్కొని మద్యం సేవించే వాడని, ఇతర ఆరోగ్య సమస్యల వల్ల ఇతను చనిపోయి ఉండవచ్చని బంధువులు తెలిపినారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాహుల్ గైక్వాడ్ తెలిపారు.

## బిజెపి నుండి బీఆర్ఎస్ లో చేరిన కిషన్ మోర్చా అధ్యక్షుడు

**నేరడిగొండ సెప్టెంబర్ 23 సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని వాగ్దారి గ్రామానికి చెందిన శెట్టిపల్లి వెంకటేష్ బిజెపి నుండి టిఆర్ఎస్ పార్టీలో చేరారు. మంగళవారం ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆధ్వర్యంలో బిజెపి కిషన్ మోర్చా అధ్యక్షుడు శేట్పెల్లి వెంకటేష్ తో పాటు మండల కార్యదర్శి



ఉయిక గంగాధర్, మండల ఉపాధ్యక్షుడు గస్కంటి సంజీవ్, చేట్పెల్లి సంతోష్,, రవి వీరిని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ టిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం శెట్పల్లి వెంకటేష్ మాట్లాడుతూ రానున్నది టిఆర్ఎస్ ప్రభుత్వమని, ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆధ్వర్యంలో బోథ్ నియోజకవర్గం అభివృద్ధి బాటలో నడుస్తుందని నమ్మి పార్టీలో చేరడం జరిగిందని అన్నారు. ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బి ఆర్ఎస్ పార్టీ విజయ డంక మోగియ్యానున్నదని అన్నారు ప్రతి కార్యకర్త కంకణం కట్టుకొని పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ శివారెడ్డి,మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, దేవేందర్ రెడ్డి,సాబ్లె సంతోష్, రాథోడ్ శేఖర్, రాథోడ్ సురేందర్, గులాబ్, లక్ష్మణ్, గణేష్, నాయక్,మురళి,గోపి, రామ్ కుమార్, వెంకటరమణ, చవాన్ తదితరులు ఉన్నారు.

## యాదవ కుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సింగరేణి ఏరియా ఆసుపత్రి డివైసిఎంఓ కి సన్మానం

**రామకృష్ణాపూర్, సెప్టెంబర్ 23, సూర్య మేజర్ న్యూస్:**

మందమర్రి ఏరియా రామకృష్ణాపూర్ సింగరేణి ఏరియా ఆసుపత్రి లో ఇటీవల నూతనంగా డివైసిఎంఓగా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ మధు కుమార్ యాదవ్ ను పట్టణ యాదవ సంఘం అధ్యక్షుడు పురుషోత్తం గంగులు యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో



సన్మానించారు. అనంతరం పట్టణ అధ్యక్షుడు మాట్లాడుతూ... యాదవ కులమంటేనే చరిత్ర అని, యాదవులు అన్ని రంగాలలో రాణించాలని,ఇప్పుడున్న సమయంలో యాదవుల ఐక్యత చాలా అవసరమని అన్నారు.ఈ సందర్భంగా డివైసిఎంఓ పట్టణ యాదవ నాయకులకు కృత్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు ఎలవేన గంగన్న యాదవ్, ప్రధాన కార్యదర్శి ఎనగంటి సంపత్ యాదవ్, ఉపాధ్యక్షులు సంగ రవి యాదవ్, పిల్లి సతీష్ యాదవ్, గోగు ప్రకాష్ యాదవ్, సంగ బుచ్చయ్య యాదవ్, మాజీ వార్డ్ కౌన్సిలర్ పొలం సత్యం యాదవ్, మోహన్ యాదవ్, తిరుపతి యాదవ్, ఎద్దు శ్రీనివాస్ యాదవ్, ర్యాకల మల్లేష్ యాదవ్, ఆసుపత్రి సిబ్బంది మేకల రాజయ్య యాదవ్, రమేష్ యాదవ్, చేరాలు యాదవ్ లు పాల్గొన్నారు.

## పిడుగుపాటుతో వెంకటేశ్వర స్వామి ఆలయ శిఖరం ధ్వంసం దురదృష్టకరం

### -మాజీ దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి

**మామడ, సెప్టెంబర్ 23, సూర్య మేజర్ న్యూస్**

మామడ మండలంలోని కొరటికల్ గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంపై నిన్న పిడుగు పడిన ఘటనలో ఆలయ శిఖరం పైభాగం, విగ్రహాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి.విషయం తెలుసుకున్న మాజీ దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి ఆలయాన్ని సందర్శించి,జరిగిన నష్టాన్ని



పరిశీలించారు.ఇలాంటి సంఘటన జరగడం దురదృష్టకరమని,ఆలయ పునరుద్ధరణకు అవసరమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు రాజేశ్వర్ రెడ్డి, రాందాస్,ఏలూరి రమేష్ రెడ్డి, రఘు, దేవుళ్ల మధు, దేవాదాయ కమిటీ చైర్మన్, సభ్యులు పాల్గొన్నారు.

## కార్మెల్ డిగ్రీ కళాశాలలో మెగా జాబ్ మేళా

### - ఎంపికైన 60 మందికి నియామాక పత్రాలు

**మందమర్రి, సెప్టెంబర్ 23, సూర్య మేజర్ న్యూస్.**

నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే ఉద్దేశ్యంతో వివిధ కంపెనీల ప్రతినిధులు, నియామక నిర్వాహకులు ఒకే వేదిక పైకి వచ్చి కార్మెల్ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా నిర్వహించారు. పట్టణంలోని కార్మెల్ డిగ్రీ కళాశాలలో ఆదిలాబాద్ కథోలికా మెత్రాసన, డాన్ బాస్కో వారి ఆధ్వర్యంలో కార్మెల్ డిగ్రీ కళాశాలలో మంగళవారం నిర్వహించిన మెగా జాబ్ మేళాకు విశేష స్పందన లభించడంతో కార్యక్రమం విజయవంతం అయ్యింది. ఈ జాబ్ మేళా లో కార్మెల్ డిగ్రీ కాలేజ్ డైరెక్టర్ డా ఫాదర్ జేవియర్ రెక్స్ జె, ఫాదర్ జిజో యువత విభాగ డైరెక్టర్, ఫాదర్ సాఫిన్, డోన్ బాస్కో జాబ్ మేళా నిర్వాహ డైరెక్టర్ ఫాదర్ జస్టిన్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్మెల్ డిగ్రీ కళాశాల డైరెక్టర్ డా ఫాదర్ జేవియర్ రెక్స్ జె మాట్లాడుతూ ప్రపంచం మొత్తం కూడా సాంకేతిక కృత్రిమ పరిజ్ఞానంతో నడిపించబడుతున్నదని, ఉద్యోగ అన్వేషణ చేస్తున్న అభ్యర్థులు అందరూ నైపుణ్యాలతో పోటీ ప్రపంచాన్ని ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ మెగా జాబ్ మేళాకు దాదాపు 400 పైగా అభ్యర్థులు పాల్గొనగా అందులో 210 మంది ఎంపిక అవగా, ఎంపికైన 60 మందికి నియామాక పత్రాలు అందజేశారు. ఇందులో ప్రసిద్ధి చెందిన 22 కంపెనీల ప్రతినిధుల బృందం పాల్గొని దరఖాస్తులు స్వీకరించి ఇంటర్వ్యూ నిర్వహించి అభ్యర్థులను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్ పీఠం యూత్ డైరెక్టర్ ఫాదర్ జిజో (జిజో) ఫాదర్ జస్టిన్ మాట్లాడుతూ యువతి యువకుల భవిష్యత్తును చక్కదిద్దడం కోసం ఇలాంటి ఎన్నో జాబ్ మేళాలు నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎంతోమంది ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించగా ప్రత్యేకంగా యూత్ మెంబర్స్ వాలంటీర్లుగా ఎంతో కృషి చెయ్యడంతో ఈ జాబ్ మేళ విజయవంతం అయ్యింది.

## అల్పాహారం పంపిణీ చేసిన తహసిల్దార్

**మందమర్రి, సెప్టెంబర్ 23, సూర్య మేజర్ న్యూస్.**

విధి నిర్వహణలో రెవెన్యూ పరిపాలన వ్యవహారాలు చూసుకుంటూ, ప్రజల సమస్యలను పరిష్కరించడంలో కీలక పాత్ర పోషిస్తూ ప్రజల సంక్షేమంతో పాటు మరోవైపు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు మందమర్రి మండల తహసిల్దార్ పనకంటి సతీష్ కుమార్ శర్మ. దుర్గామాత నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని వివిధ రెవెన్యూ పనుల నిమిత్తం సుదూర ప్రాంతాల నుండి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయానికి వచ్చిన ప్రజలకు తహసిల్దార్ పనకంటి సతీష్ కుమార్ శర్మ ప్రజలకు స్వయంగా అల్పాహారం పంపిణీ చేశారు. మందమర్రిలో తహసిల్దార్ గా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ అంకితభావంతో నిబద్ధతో విధులు నిర్వహిస్తూనే మరోవైపు పలు సేవ కార్యక్రమాల్లో స్వయంగా పాల్గొని ప్రజల ఆదరాభిమానాలు పొందుతున్నారు. వీలును బట్టి అల్పాహారం, అన్నదానాలతో పాటు వేసవి కాలంలో మజ్జిగ, అంబలి, సోడా, షర్బత్ ఇలా రోజుకు ఒక వెరైటీతో ప్రజలకు కడుపు నింపి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ మండల ప్రజలతో మమేకమవుతున్నారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ మండలంలోని పలు గ్రామాల నుండి ప్రజలు తమ రెవెన్యూ పనుల నిమిత్తం కార్యాలయానికి వచ్చే ప్రజలు ఆకలితో బాధపడకూడదనే ఉద్దేశ్యంతో ప్రజలకు అల్పాహారం పంపిణీ చేశానని తెలిపారు. ఈ సందర్భంగా కార్యాలయానికి వచ్చే ప్రజలకు అల్పాహారం పంపిణీ చేయడం పట్ల పలువురు రాజకీయ నాయకులు మండల ప్రజలు తహసిల్దార్ ను ప్రశంసలు కురిపిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాథోడ్ గణపతి, కాంగ్రెస్ పార్టీ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి సొత్కు సుదర్శన్, పెంచాలా రాయలింగు, కొట్టే సంపత్, ఎగుడ రాయమల్లు, రాచకొండ కమల మనోహర్ రావు, కార్యాలయం అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆహ్లాదంగా గడపాలన్న ఉద్దేశంతో ఫ్యామిలీ డే ఆటపాట వేడుకలు

### జిఎం రాధాకృష్ణా, సేవా సమితి అధ్యక్షురాలు శ్రీవాణి

**మందమర్రి, సెప్టెంబర్ 23, సూర్య మేజర్ న్యూస్**

సద్దుల బతుకమ్మ, విజయదశమి పండుగను పురస్కరించుకుని అందరు కలసి ఒక్క దగ్గర చేరి ఆహ్లాదంగా గడపాలన్న ఉద్దేశంతో ఫ్యామిలీ డే ఆటపాట వేడుకలను నిర్వహిస్తున్నామని ఏరియా జనరల్ మేనేజర్ ఎన్ రాధాకృష్ణ, ఏరియ సింగరేణి సేవా సమితి అధ్యక్షురాలు ఎన్ శ్రీవాణి రాధాకృష్ణ తెలిపారు. ఏరియాలోని సిఈఆర్ క్లబ్ లో సోమవారం సాయంత్రం ఆహ్లాదకర వాతావరణంలో నిర్వహించిన బతుకమ్మ ఆట పాట (ఫ్యామిలీ డే) వేడుకలకు మహిళలు పెద్ద ఎత్తున ఉల్లాసంగా ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏరియా జనరల్ మేనేజర్ ఎన్ రాధాకృష్ణ, ఏరియ సింగరేణి సేవా సమితి అధ్యక్షురాలు ఎన్ శ్రీవాణి రాధాకృష్ణ లు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ బతుకమ్మ ప్యామిలీ డే ఆట పాట వేడుక కార్యక్రమానికి విచ్చేసిన సింగరేణి ఉద్యోగులు వారి కుటుంబీకులకు, అధికారులకు, సింగరేణి కార్మిక సంఘం నాయకులకు, సేవా సమితి సభ్యులకు, మహిళలకు పిల్లలకు, ప్రజలకు ముందస్తుగా సద్దుల బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలిపారు. సద్దుల బతుకమ్మ ఆట పాట కార్యక్రమానికి మీరంతా తరలి రావడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా ఈ వేడుకలలో భాగంగా బతుకమ్మ ఆట, పాట, డ్యాన్సుల పోటీలను నిర్వహించి గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జిఎం విజయ ప్రసాద్, ఏఐటియూసి ఏరియా జాయింట్ సెక్రటరీ కంది శ్రీనివాస్, పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్, సిఎంఓఏఐ అధ్యక్షులు రమేష్, సీనియర్ పిఓ శంకర్, అన్ని గనుల ప్రాజెక్ట్ అధికారులు, మేనేజర్లు, సంక్షేమ అధికారులు, మహిళలు, సేవాసభ్యులు, లేడీస్ క్లబ్ సభ్యులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



